# వెలసి వచ్చిన అదృష్టం

నండూరి విఠల్‌బాబు

## 1

ఆ వార్తకు ఊరంతా అట్టుడికినట్లయిపోయింది. లైబ్రరీ దగ్గరనుంచి ఆడవాళ్ళంతా జేరే రంగమ్మగారి సావిడి దాకా ఆ విషయం మినహా మరో విషయం మాట్లాడిన గొంతు లేదు. కొందరు ఆ!—ఇదంతా అబద్ధం—అన్నారు. కొందరు ఏమో, ఆ ఇల్లాలికి ఎక్కడ అదృష్టపురేఖ ఉందో అన్నారు. కొందరు ఇక ఆనంబి ఆచార్లకి పట్టపగ్గాలుంటాయా అన్నారు. మరికొందరు ఆ పిచ్చి మహారాజుని బుట్టలో పెట్టాడు అంటూ అక్కసు వెళ్ళగక్కారు. "ఆ! వాడికంత తెలివి ఉందంటావా?" అని అడిగాడు మరో సందేహాత్ముడు. నంబాచార్లు తెలివి అలగాడికి తెలియకపోలేదు. ఇంకోసేపు నంబాచార్లును గురించి ఆ ప్రసంగం పెంచాలి.

"ఆ! అలా ఉంటాడుగానీ—నంబాచార్లు దేవాంతకుడు" అన్నాడు మరో వక్త. బుగ్గలు నొక్కుకున్నారు కొందరు. మూతులు విరుచుకున్నారు కొందరు. సండె పగిలేలా లోలోపల కుళ్ళిపోయింది అనంత రాయమ్మ.

నంబాచార్లు ధర్మపత్ని కొంతమ్మకు పట్టబోతున్న అదృష్టం తెలుసుకునేసరికి సుబ్బరాయమ్మ కడుపు మండిపోయింది అప్పుడుమరి! నిన్న మొన్నటిదాకా—ఆ నాలుకొంపే యింతకుముందు కూడా ఉప్పు అప్పు తీసుకెళ్ళింది. ఉప్పేమిటి సమస్తం అప్పే. ప్రొద్దున్నుంచి సాయంత్రందాకా ఒక అర్ధసేరు కందిపప్పు కావాలంటూ ఎక్కే గుమ్మం దిగే గుమ్మం. అటువంటి కొంతమ్మకు యింత అదృష్టం ఏమిటే అర్థం కాకుండా అని ఆ యిల్లాలి ఘోష.

ఎవరు ఎన్ని అనుకుంటేనేం, జరగున్నది జరక్కుండా ఉంటుందా? నంబాచార్లుగార్కి ఆ మహారాజు నలభై ఎకరాల కురుక్షేత్రంలాంటి పొలం, దమ్మిడీ పుచ్చుకోకుండా, కేవలం ఉత్తినే దఖలు చేశాడుట.

ఎస్టేట్లు ఎల్లాగో పోతున్నాయి. తరతరాలనుంచి జమిందార్ని కనిపెట్టుకున్న కుటుంబం—మరి ఆ మాత్రం ఉపకారం చేస్తే న్యాయమని ఆ జమీందారుగారికి తోచి ఉండొచ్చు.

కాని ఆ ఊళ్ళో నూటికి తొంభైమందికి జమీందారుగారు చేసిన పని ఏమంత ఇదైంది కాకపోయింది.

"ఇలాగే జమీనంతా క్షీణించిపోయింది. అయినవాడికీ కానివాడికీ యిష్టం వచ్చినట్టు దానధర్మాలు చేస్తుంటే ఎన్నాళ్ళు జరుగుతుంది" అని ఆ జమీందారుమీద గల భక్తిని వెళ్ళబుచ్చాడొక నిష్కామ కర్ముడు.

* * *

## 2

రోజూ ప్రొద్దున్నుంచి సాయంత్రం దాకా క్షణం తీరిక లేకుండా, తిరిగిన వాడు తిరిగినట్లే ఉండేవాడు నంబాచార్లు. తెల్లవారుజాము నాల్గింటికి లేచి—దేవతార్చన చేసి—ఓ మందులసంచీ పుచ్చుకొని పొరుగునగల నాలయిదూళ్ళు చుట్టి వచ్చేవాడు. ఆయన తాతలు తండ్రులూ ఆయుర్వేద వైద్యంలో పేరుగన్నవారు. నంబాచార్లుగారు అంత గట్టి బుర్ర కాకపోయినా కాస్తో కూస్తో వేరే ఆధారం అంతగా లేక గనుక—వైద్యం చేసి సంపాయించక తప్పటం లేదు. ఆయన విరివిగా ప్రయోగం వచ్చినా అగ్నితుండిమాత్రలే వేస్తూంటాడని అనేకులు అనటంకూడా కద్దు. సాధారణంగా అనేకమంది ఆయన వైద్యం జోలికిపోరు.

నంబాచార్లు ఎంత పెద్దకేసు, ఎన్నాళ్లు తిరిగి నయంచేసినా, నాలుగు రూపాయలు కంటె ఎక్కువ ఆశించడు. అయిదురూపాయిలిచ్చే అందలం ఎక్కించినట్లు పరుగు పరుగున వచ్చి భార్య కొంతమ్మకు ఈ శుభవార్త చెప్పేదాకా ఊపిరి పీల్చుకోడు. ఆయనకు చాలామంది డబ్బు ఎగకొట్టేవాళ్ళే, అయినా మానవుడు నోరెత్తి అడగడు. అసలావిషయం మర్చిపోతాడు.

ఇరువురు ఆడపిల్లల్నీ, ముగురు మొగపిల్లల్నీ పోషించి—నూరేళ్ళు నిండినా ఇరవై నాలుగ్గంటలూ, పటిక బెల్లం—ద్రాక్షపళ్లూ కావాలంటూ శోకాలుపెట్టే ముసలమ్మను తృప్తి పరుస్తూ—గుండెజబ్బుగల కొంతమ్మకోసం మందుమాకులకు తృణమో ఫణమో ఖర్చుపెడ్తూ సంసారం ఈదుకొస్తున్నాడు నంబాచార్లు.

పెద్దపిల్లకు వెంకటమ్మకు రెండేళ్ళ క్రితమే పెళ్ళిచేశాడు. ఆ అమ్మాయి ఎందువల్లో అందమైనపిల్ల కావటంవల్ల, హాయ్యర్ గ్రేడు ప్యాసై పుట్లగుంటలో బడిపంతులు ఉద్యోగం చేస్తూ నలభై తొమ్మిది రూపాయలు సంపాదిస్తున్న వేదాంతాచార్లు కిచ్చి చేతులు కలుపుకున్నాడు.

తన కూతుర్ని ఓ ఉద్యోగస్థుడి కిచ్చినందుకు కొంతమ్మ గర్వించినా, అనవరతం లౌకిక లోకాన్ని విడిచి, ఆధ్యాత్మిక విషయాలలోనూ, భోగ నీలలోనూ మునిగి తేలుతున్న అల్లుడు వేదాంతాచారి వైఖరి ఆమె కంతగా నచ్చలేదు.

పోనీలే—ఏం మాట్లాడినా, నెలయ్యేసరికి నలభై తొమ్మిది రూపాయలు భళ్లున వళ్లో పోసుకొస్తున్నాడని నంబాచార్లు ఓర్పుగా కొంతమ్మను సమాధానపర్చాడు.

ఇలా ఉండగా వేదాంతాచారు ఆ నిక్షేపంలాంటి బడిపంతులుద్యోగాన్ని పోగొట్టుకున్నాడు. ఇంతకీ జరిగిందేమిటంటే, అతగాడు చదువుచెప్పేది నాలుగయిదు క్లాసుల వాళ్ళకే అయినా సర్వదా, జీవితం క్షణభంగురమనీ, బ్రతుకుబుద్బుదప్రాయమనీ, యౌవనం సౌదామిని వంటిదనీ, ఐహిక సుఖాలు తుచ్ఛమనీ—మాంసరక్తమయమైన శరీరం హేయమైనదనీ—ఇత్యాది బోధనలతో పిల్లలకు చదువు రాకుండా, జోగులుగా, బైరాగులుగా చేస్తున్నాడనీ — పుట్లగుంట మునసబు పరంధామయ్యగారు ఆరోపించటంతో ఆయన్ని ఆ ఉద్యోగంనుంచి బర్తరఫ్ చేశారు.

ఆ వేదాంతాచార్లుగారు, గర్భవతిఅయిన భార్యతో మామగారింటి కొచ్చేశారు శాశ్వతంగా ఉండడానికి. ఇంట్లో ముప్పూటలూ భోంచేసి—వీధి అరుగుమీద కూర్చుని, వచ్చే పోయేవాళ్ళని బలవంతంగా పిల్చి, జీవితం ఎంత క్షణభంగురమో, సోదాహరణంగా వివరించటంతో రోజులు గడుపుతున్నాడు వేదాంతాచార్యులవారు.

బుద్బుదప్రాయమైన జీవితంకోసం మళ్ళీ మళ్ళీ ఉద్యోగ ప్రయత్నాలు చేయదల్చుకోలేదు ఆ వేదాంతి. ఆయన భార్య అనగా నంబాచార్లుగారి ప్రథమపుత్రిక నొప్పులు పడుతూ, నీరసంవల్ల వాతం కమ్మి స్పృహ

తప్పితే—నిర్లిప్తంగా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్న అల్లుణ్ని చూసేసరికి కాంతమ్మ ఒళ్ళు మండిపోయింది. ఇంత మహాజ్ఞానం సంసారం చేసేటప్పుడు ఏమైందో? అంటూ విసురుగా వెళ్ళిపోయింది ఆ యిల్లాలు. దైవ కృపవల్ల వేదాంతాచార్యులుగారికి మొగ పిల్లవాడు కలిగాడు. ఎవరో అభినందిస్తే— "నాదేముంది? దైవకృప" అన్నాట్ట ఆ మానవుడు.

తొమ్మండుగురు పిల్లల్ని పోషించడమే ఒక సమస్యగా ఉన్నప్పుడు కూతురూ, అల్లుడూ వాళ్ళ సంసారాన్ని కూడా నిభాయించుకు రావటం కష్టమైనా నంబాచార్లు అల్లుణ్ని మరో ఉద్యోగం చేసుకోవయ్యా అని అడిగే స్వభావం కలవాడు కాదు. ఇక పెంకికి ఎదిగిన అయిదుగురు ఆడపిల్లలూ పెళ్ళిళ్ళయి కాపురానికి వెళ్ళాలంటే కనీసం కొన్ని వేల రూపాయలు ఉండితీరాలి. మరో సంగతి ఏమంటే నంబాచార్లు పెద్దకూతురొక్కతే కొంత అందకత్తె. తక్కినవాళ్ళు అంతా కాకిపిల్లలా ఉంటారనీ, చాలా గడుసు పిండాలనీ—వాళ్ళని చేసుకోవటం కంటె సన్యాసం పుచ్చుకొని హిమాలయాల్లోకి పోవటం మంచిదనీ—పొరుగింటి అనంతరాయమ్మ పనికట్టుకొని ప్రచారము చేస్తోంది భారీయెత్తున.

అనంతరాయమ్మ మాటలలో అవగింజంతైనా అసత్యం లేదని తెలుసుకున్న పెళ్ళివారు, తర్వాత తెలియజేస్తామంటూ వెళ్ళిపోతున్నారు.

విధి అరుగుమీద ముసలమ్మకూ—ఈ ఆడపిల్లలకూ క్షణం పడదు. అందులో నాంచారమ్మంటే ఆ ముసలావిడకు అరికాలిమంట నెత్తికొస్తుంది. ఎప్పుడూ ముసలమ్మ—మనవరాళ్ళు కిచకిచ లాడుకుంటూనే ఉంటారు.

ఎంత పోట్లాడుకున్నా వాళ్ళందరినీ, తనూ యింటివాళ్ళను చెయ్యాలని – కనపడ్డ ప్రతి కుర్రవాడి కులగోత్రాలు వాకబు చేస్తుంటుంది ఆ ముసలమ్మ.

ముసలమ్మకూ కాంతమ్మకూ కూడా అంత సయోధ్యత ఉండదు. ఎటు తిరిగీ ఆడపిల్లలు యెదిగి గుండెలమీద కుంపట్లుగా ఉన్నా, నిమ్మకు నీరెత్తినట్లు చీకూ చింతా లేకుండా వళ్ళు దులుపుకు పోతున్న నంబాచార్లుమీద యుద్ధం ప్రకటించేటప్పుడుమాత్రం—ఇద్దరికీ ఎక్కడలేని సయోధ్యతా వచ్చేది.

నంబాచార్లుకి నోట్లో నాలిక లేదంటారు అందరూ. వచ్చిన ప్రతి సంబంధం ఖాయం అవుతుందనే నమ్మకంతో సంబరపడేవాడు ఆ తండ్రి. వాళ్లు పెడముఖం పెట్టేసరికి, ఆ అయిదుగురు ఆడపిల్లల్ని కన్న తండ్రి కళ్ళల్లో నీళ్లు తొంగిచూసేవి. ఎవరూ చూడకుండా కళ్ళు తుడుచుకుని, మందులసంచీ చేతపుచ్చుకొని తాటాకు గొడుగులో ముఖాన్ని దాచుకొని వెళ్ళిపోయేవాడు నంబాచార్లు.

నున్నగా గుండు చేయించుకుని – పిలక కదురుగా ముడివేసుకొని – గుండెలమీద, జబ్బలమీదా, మొహంమీదా, స్పష్టంగా నామాలు పెట్టుకొని. ఇంత సంసార భారాన్ని వహిస్తూ కూడా, చిరంతనానందస్వామిలా చిరుమందహాసంతో ఉంటే నంబాచార్లుని చూస్తే-ఊళ్ళో ఎవరికీ ఏవిధమైన జాలీ లేదు.

ప్రపంచం ఎలా తిరుగుతున్నదో ఆయన కక్కర్లేదు. కమ్యూనిజం ఎంత మంచిదో ఆయనకు శ్రద్ధలేదు. మూడవ ప్రపంచ యుద్ధం ఎంత దారుణమైనదో ఆయనకు భయం లేదు—

కనీసం-భారతయుద్ధంలా జరిగిన సాతూతు ఆ వూరి పంచాయతీబోర్డు ఎలక్షన్లలో ఎవరు గెల్చింది అయిదారు రోజులుదాకా ఆయనకు అక్షరాలా తెలియదు.

అయినా నంబాచార్లంటే ఒంటికాలు మీద లేస్తుంది అనంతరాయమ్మ. వాళ్ళకో అగ్రహారం ఉంది. ఆ తర్వాత ఆ ఊరి గుడి మీద ఏ బాపతువో కాని, కొంత అధికారం ఆవిడ భర్తకుంది.

అనంతరాయమ్మ గీచిన గీటుదాటని శంకరయ్య అనే శివశంకరశాస్త్రిని భర్తగా సంపాదించింది. అనంతరాయమ్మకు మొదటి నుంచీ, నంబాచార్లు భార్య కాంతమ్మంటే ఓ విధమైన కోపం – ద్వేషమూను. ఆవిడకు తోడుగా సుబ్బరాయమ్మ కలుస్తుంది. ఇద్దరూ అన్నాలు నీళ్ళు మాని, కాంతమ్మ కూతుళ్లకింక పెళ్ళిళ్ళు కావనే సంబరంతో ఒకరినొకరు కౌగలించుకుని చెవులు కొరుక్కుంటూ ఖులాసాగా కాలక్షేపం చేసేవాళ్ళు.

అంత దరిద్రపుగొట్టు సంసారం చేస్తూ కాంతమ్మ అంత అందంగా ఉండటమేమిటని అనంతరాయమ్మ ఉవాచ: అయినా పిల్లలందరు కోతులేగా అని సుబ్బరాయమ్మ సంతోషం-వీళ్ళకిక పెళ్ళిళ్ళు కావటం కలలోని మాటని ఇద్దరికీ అంతులేని నమ్మకం – ఎక్కడలేని సంబరం.

తాతముత్తాతలు ఎంత తగలేసినా, నంబాచార్లుకు పూర్వార్జితమైన ఆస్తి కావలసినంత వచ్చింది. కాని అణాన్నర పట్టుదలకోసం, హైకోర్టుదాకా కథ నడిపించి కొంత ఆస్తినీ, ఆ తర్వాత టూరింగుసినిమాలు పెట్టించి కొంత ఆస్తినీ, ధాన్యం వ్యాపారంలో మిగతా ఆస్తిని పోగొట్టుకొని పదిమంది పిల్లలతో పాట్లు చేత్తో పుచ్చుకుని ఆ చింతపెక్కల అగ్రహారం చేరాడు నంబాచార్లు పది సంవత్సరాల క్రితం.

కాంతమ్మ వంటిమీద నగలూ, ఇంకా ఇతరత్రా వచ్చిన అయిదు వేల రూపాయలూ పెట్టి ఆ ఊళ్ళో ఓ మంచి డాబా కట్టుకుని-ఆ గుళ్ళో అర్చకత్వం చేస్తూ కాస్తో కూస్తో



# ★ కలిసివచ్చిన అదృష్టం ★

వైద్యంచేస్తూ—కాలక్షేపం చేస్తున్నాడు నంబాచార్లు.

అలాటి నంబాచార్లుకు అనుకోకుండా, అకస్మాత్తుగా, అపవసరంగా, అంత ఆస్తి వచ్చిపడిందంటే-ఆ వార్త అంత అలజడి కలగించటంలో ఆశ్చర్యమేమిటి?

ముఖ్యంగా అనంతరాయమ్మకు అన్న హితవు పోయింది. బ్రతికినంతకాలం గుదిబండల్లా ఉండి పెళ్ళికాని కూతుళ్ళ విషయం చెప్పి—సుబ్బరాయమ్మ ఎంత ఓదార్చినా, ఆమె సమాధానపడటం లేదు.

## 3

ముప్పైఎకరాలు దఖలు చేయించుకుని, చాలంత ముఖంతో కారు దిగాడు ఆ సాయంత్రం నంబాచార్లు. ఆరోజు వేడి నీళ్ళు పెట్టింది కాంతమ్మ భర్తకోసం—సున్నిపిండితో వీపురుద్దింది. తువ్వాలుతో తుడిచింది. అన్నంలోకి బంగాళాదుంప-ఉల్లిపాయల కూర చేసింది. పులుసు బాగా పెట్టింది. ఆకూరంటే ఆయనకు జీవుడు. అయినా చేసిపెట్టమని భార్యను ఏనాడూ అడిగి ఎరుగడు.

అన్నం తిన్నాక డాబామీద పడుకున్నారు. ఎంతోసేపు మంచంమీద కూర్చుని భర్తకాళ్ళు ఒత్తింది కాంతమ్మ. ఆ పండువెన్నెల్లో నిశ్చింతంగా రీవిగా పడుకున్న భర్తమీద వల్లమాలిన జాలి ముంచుకొచ్చి కాంతమ్మకు కళ్ళు చెమ్మగిల్లాయి.

పెళ్ళి జరిగిన కొత్తల్లో ఆస్తి కరగని కాలం—ఆశలలో రంగరించిన భవిష్యత్తును కళ్ళల్లో దాచుకుని కాపురాని కొచ్చిన కాంతమ్మ ఇన్నాళ్లకు కనిపించింది నంబాచార్లు కళ్ళకు మళ్ళీ.

ఆ రాత్రి వాళ్ళు నిద్రపోలేదు. నిద్ర రాలేదు. ఇన్నాళ్ళూ కాంతమ్మతో ముభావంగా ఉండేవాడు భర్త. వాళ్ళ మధ్య ఎక్కువ సంభాషణ జరిగేది కాదు.


కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి మీ ఆరోగ్యం రక్షించును చింతఅనవసరం
వెల (సాదా) రు. 3/-
(స్పెషల్) రు 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజిప్యాకింగుప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Pauliappan st. Seven wells
Madras - 1.


ఆరోజున కాంతమ్మమీద అంతులేని ప్రేమ పొంగి పొర్లింది ఆయనకు.

ఇల్లు అమ్మేసి వచ్చిన డబ్బుతో పొలం బాగుచేసుకుంటే, లక్షరూపాయల ఆస్తి ఔతుందని—పొలానికి ఉత్తరపు సరిహద్దున వాగు ఒకటి పోతున్నదని, చిన్న చెరువు త్రవ్వించుకొని ఆవాగులోని నీరు మళ్ళించుకుంటే-ముప్ఫయి ఎకరాలు పల్లం అయిపోతుందనీ-లెఖ్ఖలువేసి చూపెట్టాడు ఆచార్లు.

అప్పుడు ఎకరం-ఎంత హీనంగా చూసుకున్నా మూడువేలు చేస్తుంది కాబట్టి—అయిదెకరాలు అమ్మి ముందు అయిదుగురు కూతుళ్ళకూ ఆమూడు ముళ్ళ చొప్పునా వేయించి, తలో యింటివాళ్ళనీ చేయ్యాలని కాంతమ్మ నొక్కి చెప్పింది.

"పిచ్చిదానా- మీకోసం కాక-నాకింకేం కావాలే" అన్నాడు ఆచార్లు గద్గద స్వరంతో.

సంతోషంలో కూడా ఓరకమైన విషాదం దాగిఉంటుంది కామోసు.

చిల్లరమల్లర బాకీలన్నీ తీర్చివేయాలనీ-మొదటిపేశు పంటరాగానే, యింటిల్లిపాదీ దుబారా అనుకోకుండా తలో నాల్గు జతలూ బట్టలు కుట్టించుకోవాలనీ, పెద్దవాడికి వచ్చే మాసం వడుగుచెయ్యాలనీ—ఇత్యాది సందర్భాల్లో జరగవలసినవన్నీ కాంతమ్మ ఏకరువు పెట్టింది. నంబాచార్లు అన్నింటికీ తల ఊపాడు.

ఇల్లు తనఖాపెట్టి మూడువేలు చేతపుచ్చుకొని సకుటుంబంగా పెద్ద కూతురూ ఆమె భర్తతోసహా గోకారం చేరాడు నంబిఆచార్లు. ఏలూరునుంచి బస్సుమీద పదకొండు మైళ్ళు ప్రయాణంచేసి 11 వ మైలు రాయివద్ద దిగి, రెండెడ్లబండిపై ఆరుమైళ్లు ప్రయాణం చేసి లోపలికిపోతే గోకారం వూరు తగులుతుంది. ఆఊరికే కోతుల గోకారం అనే మారుపే రుండటంబట్టి, అక్కడ కోతులు సమృద్ధిగా ఉంటాయని తెలియవస్తూంది.

ఆగోకారం గ్రామం శివార్లలోనే, ఆజమీందారుగారు ఈ నంబిఆచార్లుగారికి ముప్ఫయి ఎకరాల పొలం దఖలుచేసింది.

ఊళ్ళో దిగగానే పెద్దల్నందరినీ దర్శనం చేసుకున్నాడు ఆచార్లుగారు. ఆఊళ్లోకల్లా మోతుబరిరైతు రత్తయ్య, పళ్లికిలిస్తూ, ఏం బామ్మడా ఈపొలాలు ఎందుకు పనికొస్తాయయ్యా—దీనిమీద ఎంత పెట్టినా దండగే, అని చప్పరించినపుడు నంబాచార్లు మనస్సు చివుక్కుమంది.

ఆ ఊరి మున్సబు—కాస్త మంచివాడని ప్రతీతికావటంవల్ల ఆయన్ని ఆశ్రయించి తమ పాలనలో తమ నీడక్రింద ఇంత ఆదరువు చూపెట్టమని ప్రాధేయపడ్డాడు నంబాచార్లు. తను చేయగలిగిందంతా చేస్తానని వాగ్దానం చెయ్యటమే గాకుండా, తన సావిడిలోనే తడికలు కట్టించి కుటుంబంతోసహా అక్కడే వుండమన్నాడు.

మున్సబుతో తన దీనగాథనంతా వెళ్ళబుచ్చుకుని, మళ్ళీ ఇన్నాళ్ళకి, ఒక సెంటు భూముంటూ తనపేర ఉండనీ—పిల్లలు గలవాణ్ణనీ, వాళ్ళని ఓదరి జేరిస్తే తనకు చీకు చింతా లేదనీ - కంట తడిపెట్టుకున్నాడు ఆచార్లు.

మున్సబు పూర్తిసహాయం చేస్తానన్నాడు. ఆచార్లుగారికి దఖలుచేసిన పొలం ఒక చిట్టడవిలా ఉంటుంది. అడవి నరికించి అమ్మితే - కొంత లాభం వస్తుంది. మోడు తీయించి అమ్మితే కనీసం ఖర్చులొస్తాయి. ఇక ఎకరానికి యాభై రూపాయల చిల్లర ఖర్చుతో గట్లు వేయించొచ్చు. ఏమైనా ఏడాది తిరిగేసరికి తగిన ఫలసాయం వచ్చేలా చూస్తానని హామీ యిచ్చాడు మున్సబు.

నంబాచార్లు యింటికొచ్చి కాంతమ్మకీవిషయమంతా పూసగుచ్చినట్లు చెప్పాడు. కాంతమ్మ వేయిదేవుళ్ళకు మొక్కుకుంది.

ఆచార్లు మున్సబు పంచన జేరాడన్న సంగతి విని రత్తయ్య మండిపోయాడు. "ఏం నెలగబెడ్తాడో చూస్తాగా" అంటూ విషపు నవ్వు నవ్వి - ఆచార్లు పోవనపోతుంటే యికిలింపులూ సకిలింపులూ మొదలెట్టాడు. తలకాయ వంచుకొని పోయేవాడు ఆచార్లు. ఆ తర్వాత దేనిమీదనో పెట్టి ఘాటుగా మాటలు విసరటం మొదలెట్టాడు. తరువాత పొలంలోనే ఓ ఎకరం చదును చేయించి, పెద్దపాక వేసుకున్నాడు ఆచార్లు. నుయ్యి త్రవ్వించాడు పొగాకుతోట వేయాలనే సంకల్పంతో -- పొలంలో చిట్టడవినంతా కొట్టించి కట్టెను అయిదువందలకు బేరమిచ్చాడు. కాని విధి మరోలా రాసిపెట్టింది. తెల్లవారేసరికి పొలంలో కట్టె మాయమై పోవటం చూసి నిర్ఘాంతపోయాడు. ఎవర్ని ఏమంటానికీ తోచక గుడ్లనీరు గుడ్లలో కుక్కుకొని యింటికొచ్చాడు.

పొలంలో నలభై కుంకుడుచెట్లున్నాయి. పూత బాగా పట్టింది. అయిదారొందలు వస్తాయని అంతా అంటున్నారు. అల్లుడు వేదాంతాచార్లుని ఆ కుంకుడుచెట్లపై నిఘా వుంచాడు.

ఒకరోజు చీకటి పడుతుండగా, కుంకుడు చెట్లన్నీ ఒకసారి చూసుకొని ఇంటికొస్తున్న వేదాంతాచారిని ఎవరో చావమోదారు.

(56-వ పేజీ చూడండి)

# ★ పెళ్ళిచూపులు ★

(27-వ పేజీ తరువాయి)

వెం: (విచారంగా) ఇంకేముంది దొరాల అంతా ముంచుకొచ్చింది! రెండు బస్సు నిండా పోలీసు నాయళ్ళొచ్చి మనయిల్లు చుట్టేసినారు బాబూ! అందరిని బయటకు రమ్మంటుండారు.

(కృష్ణ పారిపోవాలని ఎటు వెళ్ళినా లాఠీలు కనబడతాయ్ - రామారావు ప్రశాంతంగా నవ్వుతూ ముందుకు వస్తాడు)

రామా: అమ్మయ్య! నా మనశ్శాంతికి శుభముహూర్తం సమీపించింది! జైలుకు పోయి హాయిగా, నిశ్చింతగా నిద్రపోతాను. ఏలోకంలోవున్నా నాకోసం పరితపించే నా అర్ధాంగికి శాంతిని సమకూరుస్తాను. (రాంబాబును ఆపాదమస్తకం చూచి) నాన్నా! అజ్ఞానంలో ఒళ్ళుతెలియక ఏమేమో అన్నాను. నాకిప్పుడు బుద్ధివచ్చింది. నన్ను మన్నించి ఆశీర్వదించు నాన్నా! (నమస్కరిస్తాడు.)

(రాంబాబు దుఃఖాన్ని ఆపుకోలేక ఏడుస్తాడు.)

రామా: కమలచావుకు కన్నీరు కార్చని నీ హృదయం నేను జైలుకు వెళుతుంటె బాధపడుతున్నదా నాన్నా? అవును. కమల కొడుకు నేను, నాకొడుకు నువ్వు-యిదే మన అనుబంధం! (లోపలికిచూస్తూ) అమ్మా! మీరూ యేడుస్తున్నారా అమ్మా! ఇది నిజంగా ఆనందించవలసిన సమయం! పాపానికితగిన ప్రాయశ్చిత్తాన్ని అనుభవించబోతున్నాను. నేను నిజమైన మానవుణ్ణి కావాలని ఆశీర్వదించమ్మా! (నమస్కరించి, వెళ్ళుతూవుండాగా)

రాం: (ఏడుస్తూ) నాయనా! రాముడూ! ఒక్కక్షణం ఆగు!

(రామారావు తిరిగి చూస్తాడు)

రాం: రా! దగ్గరకు రా! నేను పిశాచాన్ని కాదురా నాయనా! నీతండ్రినిరా! రా! రా!

(రామారావు దగ్గరకు రాంతోటె హృదయాలింగం చేసుకుంటూ, తల నిమురుతూ వుంటాడు-)

రామా: ఊరుకో నాన్నా! ఎందుకు యింకా బాధపడటం?

రాం: (కొడుకు ముఖాన్ని తన చేతులతో పట్టుకొని చూసి, ప్రశాంతంగా నవ్వుతూ) రాముడూ!

రామా: ఏం నాన్నా?

రాం: నా చేతిని పట్టుకో!

రామా: (పట్టుకొని) ఎందుకు నాన్నా?

రాం: ఇకపద! నేనూవస్తారా నీతో!

రామా: (ఆనందంగా) నాన్నా!

రాం: అవునోయ్! నా కళ్ళకు కూడా చూపొచ్చిం దిప్పుడు - పద! వెలుగులోకి పోదాంపద!

రామా: నాన్నా! (ఆనందంతో పొంగి, తండ్రికాళ్ళకు నమస్కరించి) రా నాన్నా వెళుదాం!—

(ఇద్దరూ బయటకు వెళ్తారు)

వెం: (కన్నీరు తుడుచుకొని, కృష్ణతో) ఇంకా కదలవేం పోలీసోళ్ళు కాసుకుంటె?

(కృష్ణ, దాసు వెళతారు)

వెం: సమురుకాళ్ళబాబు! పెళ్ళిచూపులు కొచ్చాడు-కొంప కూల్చాడు!

(లోపల పెద్దధ్వని వినబడుతుంది)

వెం + సిద్ధాంతి: (లోపలిశబ్దం విని కంగారుగా) అమ్మగారూ! అమ్మగారూ!

(లోపలికి పరుగెత్తుతారు)

గడియారం అరగంట కొడుతుంది - తెర పడుతుంది!

[హక్కులన్నీ రచయితవే. ప్రదర్శనానికి వారి అనుమతి పొందాలి.]

★

# కలిసి వచ్చిన అదృష్టం

(34-వ పేజీ తరువాయి

చివరికి అఘాయిత్యం చేసింది రత్తయ్యగారి జ్యేష్ఠ పుత్రుడని తెలిసి, నంబాచార్లుగారు రత్తయ్య దగ్గరకు వెళ్లి జరిగింది మొరబెట్టుకున్నాడు.

"జౌనయ్యా, మీ అల్లుడు ఆ కుమ్మరమ్మాయిని ఏదో అన్నాట—ముందు అతనికి బుద్ధిచెప్పు" అని గుడ్లురిమాడు రత్తయ్య.

వేదాంతాచార్లు ఇంతపని చేస్తాడని—అతనిభార్య తప్ప యింకెవ్వరూ నమ్మలేదు.

కుంకుళ్ళు—పచ్చిగా ఉండగానే ఎవరికందినవి వాళ్లు దులుపుకపోయారు. పొలం చెరిసగం పాలుకిస్తే - వ్యవసాయపు ఖర్చులు కూడా మిగల్లేదు. పంట బాగానే పండింది. కాని నంబాచార్లుచేతికి ఏమీ అందటం లేదు. స్వంత వ్యవసాయం చేద్దామని అప్పుచేసి ఎడ్లజతను ఒకదాన్ని కొన్నాడు మున్సబు దగ్గర. ఆ మర్నాడే ఒక ఎద్దు పారిపోయింది. మరొకటి తెగులొచ్చి చచ్చిపోయింది. దమ్మిడీ చేతి కందటంలేదు. చేతిలో డబ్బంతా అయిపోయింది.

"బామ్మల వ్యవసాయం అని ఊరికనే అన్నారు" అంటూ విరగబడి నవ్వాడు రత్తయ్య-"అప్పుడే ఏముంది - ముందున్నది ముసళ్ల పండుగ" అన్నాడు పరంధామయ్య. ఆ దోవన వెళ్తున్న నంబాచార్లు ఈ మాటలు విననట్టే వెళ్లిపోయాడు.

మున్సబు ఆచార్లుకి ఓ సలహా యిచ్చాడు. పొలం అమ్ముకుని వచ్చినంత రాబట్టుకుంటం మంచిదని-నంబాచార్లు కొంచెం మొగ్గినా కాంతమ్మ ససేమిరా ఒప్పుకోలేదు.

ఒక రోజున పొలంనుంచి యింటి కొచ్చేసరికి, చిన్నకూతురు నాంచారమ్మ వెక్కి వెక్కి ఏడుస్తూంది. కాంతమ్మ జేవురించిన మొహంతో పిల్లాడికి పాలిస్తూ నులకకుక్కిపై కూలబడి ఉంది. ఎంత వస్తే అంతే - పొలం అమ్మేయండి-మన మీ ఊరునుంచి విరగడై పోదాం'' అంది కాంతమ్మ.

నాంచారమ్మ నూతి దగ్గర నీళ్లతోడుతుంటే-పచ్చిగా మాట్లాడుతూ, చెయ్యి పుచ్చుకు లాగాడుట రత్తయ్య కొడుకు. నంబాచార్లు రత్తయ్య దగ్గర కెళ్లి మళ్లీ మొరపెట్టుకున్నాడు.

రత్తయ్య కొడుకును మందలించటంపోయి మీ అమ్మాయే వచ్చి మా వాణ్ణి వేధించుకు తిందట - వయసొచ్చిన పిల్లలకు పెళ్ళీ పెటాకులూ లేకపోతే ఏంచేస్తారు బామ్మడా" అంటూ వెకిలినవ్వు నవ్వాడు రత్తయ్య.

పొలం అమ్మి ఎలాగైనా సొమ్ముచేసిపెట్టమని మున్సబు కాళ్లావేళ్లా పడ్డాడు ఆచార్లు. మొత్తం పొలమంతా మూడువేల కిమ్మన్నాడు మున్సబు. ఆచార్లు ఇదేం న్యాయం మున్సబుగారూ అంటూ గొల్లుమన్నాడు.

మరో అయిదు వందలు - దమ్మిడి ఎక్కువివ్వను అన్నాడు మున్సబు.

మున్సబును కాదని నిభాయించటం - ఆ వూళ్లో మానవమాత్రులకు సాధ్యంకాదు. ఎవరూ ఆ మున్సబుకు ఎదురునిల్చి - ఆ పొలం కొంటానికి పోటీకి రారు. చివరకి కాళ్ళావేళ్లాపడితే మరో అయిదు వందలిస్తానన్నాడు మున్సబు. అంతే గాకుండా మరొక్క సాయం కూడా చేస్తానన్నాడు. ఆ ఊళ్లో పెట్టబోయే స్కూల్లో, అల్లుడు వేదాంతాచారికి మేష్టరీ వేయిస్తానన్నాడు.

చివరకు నాలుగు వేలకూ, భూమి దఖలు చేసి, మాష్టరీ ఉద్యోగంలో చేరిన అల్లుణ్ణీ, అతని సంసారాన్ని ఆకోతులగోకారంలోనే వదిలి, సకుటుంబంగా చింతపిక్కల అగ్రహారం తిరిగి చేరుకున్నాడు నంబాచార్లు. వెంటనే తాకట్టు విడిపించుకుని యింటోజేరి, దేవాలయంలో అదృష్టవశాత్తు మళ్లీ ఖాళీ అయిన ఎప్పటి ఉద్యోగంలోనే జేరాడు.

మాటలుపోయి చాలాకాలమైనా, అనంతరాయమ్మ సుబ్బరాయమ్మతో కలిసి, కాంతమ్మగారిని పలకరించ వొచ్చింది. కాంతమ్మకు శాశ్వతంగాపోయిన అదృష్టానికి—అనంతరాయమ్మ కళ్లు చెమ్మగిల్లిన మాట యదార్థం—

★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.